తే. గీ. వేళగాని వేళయిది యో విభ్రమోష్ఠి
భావజుండతి యేమొ నా పైన విరిశ
రాళివిడుచుచునుండెను; గాన రమణి నన్ను
ధన్యుఁ జేయు నీవును దలఁపు లిపుడు.

విజితేంద్రియుఁడనైన నాకీవేళగాని వేళ బుద్ధిపుట్టినందుకు నాశ్చర్యమగుచున్నది.

అహ—(తనలో) సాధుండెన్నఁడును నిట్లభిలషించినవాఁడు కాఁడు. నాకు మిగుల వింతయగుచున్నది. ధర్మమైననువధర్మమైనను పతియభీష్టము దీర్చుటయే పడతికి బరమశ్రేయస్కరము. (ప్రకాశముగా) నాథా! మీకోరిక దీర్చుటకన్న నాకుఁ బుణ్యమేమి కలదు? మీకృపచే నేను కృతార్థురాలనగుదును.

ఇంద్రు—రమణీ! నీపతిభక్తి కెంతయు సంతసించితిని. (కౌగలించుకొని తనలో) ఈయాలింగనసౌఖ్యము నన్ను దేహమును మఱపించుచున్నది. (ఇంచుక యూరకుండి) నేనాలసించితినేని మోసము సంభవించును. (ప్రకాశముగా) రమణీ! కాలహరణమునకుఁ దాళఁజాల. రమ్ము (అహల్యతో నిష్క్రమించును)

రంగము:—[మార్గమధ్యమున మణికంధరుఁడు నిద్రించుచుండును గౌతముఁడు ప్రవేశించును.]

గౌత—(తనలో) అక్కటా! కుక్కుటరవంబాలించి తెల్లవాఱవచ్చుచున్నదని తలంచి బయలుదేరితిని. వేగుచుక్కయే పొడువలేదు. నిద్రాసమయమున నాకు వినవచ్చిన కోడికూతయే నన్నిట్లు మోసపుచ్చినది. ఇది యర్ధనిశీథసమయము. ఇప్పుడు స్నానమునకరుగుట యనుచితము. (ఇంచుక నడువగా. మణికంధరునకుఁ బాదములు తగులును.)

అనుబంధము. (24)

గౌత—

శా. భూషానాథుని పుత్రివై యుటులు నన్ ధ్యానంబునుంబూని నీ
వీష త్తేనియు శంకఁ బొందక యె దే వేంద్రమున్ దంభారఁగా
యోషాకూడిన కారణంబునను నీ యుర్విజనుల్ నవ్వఁగా
పాషాణాకృతిఁ దాల్చియుండుము వనిన్ బల్కొంటలిం కేటికిన్.

నారీ! నీవిట్టి యకార్యము జేసినందుల కిచ్చటఁ బాషాణమై పడియుండుము పోక!

అహల్య—ఆర్యా! నాథా!

తే. గీ. చేసితిని యపరాధంబు జిత్తమందు
దెలియక కట్టా యీరీతి నలిగి ఘోర
శాపమొసఁగినాఁడవు నాకు సదయహృదయ
యెట్లు భరియించు దాన జీవేశ దీని.

ఈయపరాధము నేను తెలిసి చేసినది కాదు. నీపాదసేవకు దూరమై యెన్నాళ్లవనమున బాషాణమై యుండవలయును. నాయందు దయాంతరంగుండవై త్వరలో శాపవిముక్తినంది సుపదదాస్యము జేసికొనునట్లనుగ్రహింపుము.

గౌత—(తనలో) ఈమె యీదోషమును నిశ్చయముగా నెఱింగి జేసినది కాదు. ఆసంపదాంధుండగు మహేంద్రుఁడీమెను వంచించినాఁడు. ఒకవిధమున నీమెకు శాపవిముక్తిఁ గలుగఁ జేసెదగాక (ప్రకాశముగా)

మ. ఘనుఁడిక్ష్వాకుకుల ప్రసూతుఁడు రఘు శ్రేష్ఠభర్త యాగాధినం
దనుతో నిచ్చనిజొచ్చి నడ్తని పాదం బుల్ శిలన్ దాకినం
తనె నీశాపమువాయఁగల్గినను గాంతా గూడఁగా జాతెదీ
వనుమానింపకు సర్వముల్ భగవదా యత్తంబు రోచింపుమా.

# —అనుబంధము:—

(1) ఇందుప్రడు (1) కన్నడ - ఆది

ఎంతపని జేసె - భారతీకాంతుఁడు॥
కంతుని గేసినను - సుంతయైనజూడక యహల్యా
కాంతను, మునిపలిమసి - గాంతునకొసగ ॥ఎం॥
ఎటులనైతు నేమిసేతు - నేదిదారినాకు
కుటిలనేత్రిగూడక - పరంతరముగ నెటులనిలతు ॥ఎం॥

(2) అనుబంధము—(2) కమాచి - రూప - ఇందుప్రకు.

ఇంతి - కంతుని చేబాతి - ఎంతనిచింతింతును॥
వింతగ జగముల - మోహావారిధి ముంచు
కాంతప్రనివటు - కౌతుకమున కొనెదనని
స్వాంతమునందున భావింపగనైతి కా
నంతయు మోచింపగ - జాలనైతివో ॥ఇం॥

(3) మోహన - ఆది - ఇందుప్రిడు.

ఎటులమఱచిపోగా సఖుడా॥
కుటిలాలక సౌందర్యంబును ॥ఎ॥
మూడుజగములనే - వాడనుమాచిన, యాపూ
బోడికిసరిగు - పోలతులుతేరిల ॥ఎ॥
ఏపనిసేయుచు నుండినా
కాపడెలి స్వరూపమె గనంబడు
తాపమునేగతి బాయుదు సం
తాపము నెటుసైతుదు ॥ఎ॥

